ABN ఆంధ్రజ్యోతి
సజ్జ అప్పాలు: బొంబాయి రవ్వ, మైదాపిండి, నెయ్యి, పంచదార, జీడిపప్పు, కిస్‌మిస్.
వామ్ అతు బఖ్ఖీ: వామ్‌ఆకు, శనగపిండి, ఉప్పు, బియ్యపు పిండి, నూనె
ఆ రెండు వంటలు ఈ రోజు మీ కిచెన్ 65లో మధ్యాహ్నం 1.30 గంటలకు
కిచెన్ 65

సంతానలేమితో ఆవేదన చెందుతున్నారా..? అందువల్ల ఎన్నో సందేహాల నివృత్తి కోసం వేచి చూస్తున్నారా..? అయితే ఈ రోజు మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రసారమయ్యే ఎబిఎన్ క్లినిక్‌లో హోమియో డాక్టర్ సరితగారి సలహాలను, సూచనలను స్వీకరించండి.
ABN క్లినిక్

ఆంధ్రజ్యోతి నవ్య
కుటుంబ కదంబం
12-8-2010 • గురువారం

పెట్స్ కోసం

**ఒక జీపు..
ఇద్దరు వ్యక్తులు..
15 దేశాలు..
51 రోజులు..
13,500 కిలోమీటర్లు..**
లండన్ నుంచి న్యూఢిల్లీ వరకు.. అంతా రోడ్డు ప్రయాణమే. పెంపుడు జంతువుల కోసం ఒక జంట జరిపిన అవగాహన యాత్ర ఇది. లండన్‌లో నివసిస్తున్న తుషార్, పూజ దంపతులు ఈ వినూత్న ప్రయాణం చేసి ఎన్నో అనుభవాలు మూటగట్టుకున్నారు. ఆ మహాయాత్రలోని కొన్ని మైలురాళ్లను ఇమెయిల్ ద్వారా ఇలా పంచుకున్నారు.

లండన్ టు ఢిల్లీ బై రోడ్

ప్లాన్ ఎ

లాంగ్ డ్రైవ్ అందరికీ ఒక కల. ఆ కలకు ఒక ప్రతిఫలం ఉండాలి. అది చరిత్రలో నిలిచిపోవాలి. అప్పుడే మనస్సుకు తృప్తి. పడ్డ కష్టానికి ప్రయోజనం. పెంపుడు జంతువుల పట్ల అవగాహన కల్పించడంతో పాటు ఢిల్లీకి చెందిన ఫ్రెండికోస్ సన్నద్ధంద సంస్థ కోసం నిధులు సేకరించటం మా యాత్ర ఉద్దేశ్యం. పదిహేను దేశాల మీదుగా ప్రయాణం అంటే అంత సులువు కాదు. రూట్ మ్యాప్ సరిగా ఉండాలి. వీసాలు, పర్మిట్లు, వెహికిల్, ఇన్సూరెన్స్, వసతి, వనరులు, ఆహారం.. ఇన్ని చూసుకోవాలి. ఆరునెలల పాటు ఇంటర్‌నెట్‌లో సర్చ్‌చేసి ఒక ప్లాన్ రూపొందించాం. వీసాలు, పర్మిట్లు, ఇన్సూరెన్స్‌లు, కార్నెట్లు, స్పాన్సర్లను రెడీ చేసుకోవడానికి తలప్రాణం తోకొచ్చింది.

ప్లాన్ బి

మాకు అన్ని సదుపాయాలూ ఉండే ఒక వాహనం కావాలి. ముఖ్యంగా గుర్తుపెట్టుకోవాల్సింది దాని ధర. ఎందుకంటే ఫారిన్ వెహికిల్ ఇండియాలో తిరగాలంటే కార్నెట్ డి ప్యాసెజ్ డాక్యుమెంట్ ఉండాలి. అందుకోసం వాహనం ధరలో 15శాతం సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. చాలా వాహనాలు పరిశీలించిన తర్వాత చెరోకీ 2.5 లీటర్ స్పోర్ట్ జీప్‌ని ఎంపికచేశాం. దానికి గూఫీ అని పేరు పెట్టాం. అది ఢిల్లీలోని మా కుక్క పేరు. ఆహారం, మందులు, ఎంపీ3 సీడీలు, ఇత్రీ క్యాన్లు, పోర్టబుల్ కిచెన్, పోర్టబుల్ టాయ్‌లెట్, ల్యాప్‌టాప్, డిజిటల్ కెమెరా, వీడియోక్యామ్, ధార్జర్లు అన్నీ జీపులో ఎక్కించేందుకు 12 బ్యాగులు రెడీ చేసుకున్నాం.

డే 1 : ఏప్రిల్ 17, 2010

ఉ. 7.15, మెహు యానిమల్ సెంటర్, లండన్

ఇండియన్ హై కమిషన్ ఫస్ట్ సెక్రటరీ జితేందర్‌కుమార్ జెండా ఊపి మా జర్నీని ప్రారంభించారు. డోవర్ మీదుగా ఫ్రాన్స్‌లోని డన్‌కిర్క్‌లో ల్యాండ్ అయ్యాం. అదిలోనే హంసపాదు ఇన్నట్లు జిపిఎస్ పనిచేయడం మానేసింది. ఏం చేయాలో అర్థం కాలేదు. మేం తప్పుగా వెళ్తున్నట్లు అర్థమౌతోంది. అట్లస్ వెతుకుదామంటే అది వెనక ఏ బ్యాగ్‌లో ఉందో తెలియదు. ఎలాగోలా బెల్జియం చేరుకున్నాం. యాంట్‌వర్ప్‌లో జంతువుల కోసం పనిచేస్తున్న ఆస్త సంస్థని కలిశాం. వారు మాకు రెండు బస్తాల జంతువుల ఆహారం ఇచ్చారు. మా జిపిఎస్ పనిచేయడం మొదలెట్టింది. వైస్ వీవుల్. ఫ్రాన్స్, బెల్జియం, నెదర్లాండ్స్ మీదుగా రాత్రి 11.30కి ఫ్రాంక్‌ఫర్ట్ చేరుకున్నాం. రాత్రి అక్కడే బసచేశాం.

డే 13 : ఏప్రిల్ 29, 2010

ఉక్రెయిన్‌లో ఉన్నాం. ఇది ఇంత పెద్ద దేశం అనుకోలేదు. ఇప్పటివరకు ఈ దేశంలో 1600 కిలోమీటర్లు ప్రయాణించాం. కీవ్ నుంచి ఖార్కివ్ వెళ్తున్నప్పుడు మధ్యలో లంచ్ కోసం ఆగాం. ఆ కేఫెలో ఎవరూ ఇంగ్లిష్‌లో మాట్లాడడం లేదు. మెనూ కూడా రష్యన్ భాషలో ఉంది. రష్యన్ టు ఇంగ్లీష్ ట్రాన్స్‌లేషన్ బుక్ చూసి ఫుడ్ ఆర్డర్ ఇచ్చాం. డిమిత్రో మా ఉక్రెయినీ ఫ్రెండ్. రాత్రికి వాళ్లింటికి డిన్నర్‌కి తీసుకెళ్లాడు. డిమ్ మంచి యానిమల్ లవర్. ఉక్రెయినియన్లు కూడా జంతువులను చాలా ఇష్టపడతారని డిమ్ చెప్పాడు. మేం ఇప్పుడు ఉక్రెయిన్ - రష్యా బార్డర్ దాటుతున్నాం. ఉదయాన్నే ఓల్గోగ్రాడ్ చేరుకుంటాం. మాకు చాలాసంతోషంగా ఉంది. ఎందుకంటే అక్కడ మా అమ్మనాన్నలుంటారు. రష్యా నుంచి కజఖిస్తాన్ వరకు మాతో వస్తారు. ఓహ్ మళ్లీ ఇంటిభోజనం తినబోతున్నాం.

డే 28 : మే 14, 2010

ఉజ్బెకిస్తాన్ గుండా వెళ్తూ ఖివా, బుఖారా, సమర్కండ్ లాంటి చరిత్రాత్మక ప్రదేశాలు చాలా చూశాం. సమర్కండ్‌లో బాబర్ తాత ఆమీర్ తైమూర్ విగ్రహాలు చాలా ఉన్నాయి. ఢిల్లీని, ఆ చుట్టుపక్కల ప్రాంతాలను కొల్లగొట్టిన ఆయన ఉజ్బెకిస్తాన్‌లో మాత్రం హీరో. ఆయన ధైర్యసాహసాల గురించి కథలు కథలుగా చెబుతుంటారు. బుఖారాలో మేం కేథరిన్‌ని కలిశాం. ఆమె అజర్‌బైజాన్ బ్రిటిష్ ఎంబసీలో పనిచేస్తోంది. ముంబాయి బ్రిటిష్ ఎంబసీలో పనిచేస్తున్నప్పుడు దత్తత తీసుకున్న "స్పైక్" అనే పిల్లిని అజర్‌బైజాన్‌కు తెచ్చుకుంది. ఇక్కడ ఎవరైనా సారీ చెప్పేటప్పుడు కుడిచేయిని గుండెలపై పెట్టుకుని చెబుతారు.

డే 35 : మే 21, 2010

చైనాలో ఉన్నాం. ఇప్పటికి 8000 కిలోమీటర్లు ప్రయాణించాం. మ్యాప్ చూస్తూ "వుయ్ ఆర్ హియర్" అని గర్వంగా ఫీలయ్యాం. కానీ అసలైన ఛాలెంజ్ అప్పుడే మొదలైంది. మీరు ఊహించగలరా? జీపులో అంత ఎత్తయిన పర్వతాన్ని ఎక్కడం! బయటి ఉష్ణోగ్రత 15 డిగ్రీలుంది. ప్రకృతి అందాలను చూస్తూ సరదాగా ఫొటోలు తీస్తూ వెళ్తున్నాం. సడన్‌గా ఎవరో స్విచ్చాఫ్ చేసినట్లు ఉష్ణోగ్రత ఒక్కసారిగా సున్నా డిగ్రీలకు పడిపోయింది. సూర్యుడి స్థానంలో నల్లని మేఘాలొచ్చాయి. మంచు కురవడం మొదలైంది. రోడ్డు కనిపించడం లేదు. జారే బురదలో జీపు నడపడం కష్టంగా ఉంది. ఇప్పుడు మేం 10,500 అడుగుల ఎత్తయిన కొండపైన ఉన్నాం. ఓష్ నుంచి సారిటాష్‌కు వెళ్తున్నాం. సాహసం చేస్తున్నట్లుగా ఉంది.

డే 45 : మే 31, 2010

నేను పూజని. నిన్ననే నేపాల్ చేరుకున్నాం. మొన్న నగాలో చైనీస్ టీవీలో చూశాను. ఒక డాక్టర్ పాములతో మసాజ్ చేస్తారట. అది వింటేనే ఒళ్లు జలదరిస్తుంటే జక స్నేక్ వైన్ గురించి? పెద్ద వైన్ బ్యారెల్‌లో రెండు మూడు పాముల్ని వేస్తారట. 40 రోజుల తర్వాత తీస్తే స్నేక్ వైన్ రెడీ. మరి పాములు బతికుంటాయో లేదో తెలియదు. సరే.. ఆ విషయం వద్దుగానీ మేం చైనా బార్డర్ దాటుతున్నప్పుడు ఆర్మీవాళ్లు మా కెమెరాలోని ప్రతి ఫొటోని చూశారు. మా ప్రతి బ్యాగ్‌ని చెక్‌చేశారు. త్వరలో మేం ఢిల్లీ చేరుకోబోతున్నాం. ప్రతి రోజూ (బ్లాగ్) మమ్మల్ని ఫాలో అవుతూ ప్రోత్సహిస్తున్నందుకు మీకందరికీ థ్యాంక్స్.

డే 51 : జూన్ 6, 2010

మళ్లీ నేనే పూజను. యస్... మేం సాధించాం. మా కల నెరవేరింది. సాయంత్రం 5 గంటలకు ఢిల్లీలోని కుతుబ్‌మినార్ దగ్గరికి చేరుకున్నాం. 15 వందల లీటర్ల పెట్రోలు, 9 టైమీజోన్లు, లెక్కలేనన్ని అనుభవాల తర్వాత 51వ రోజు ఇక్కడున్నాం. ఈ ఆనందాన్ని ఎలా పంచుకోవాలో అర్థం కావడం లేదు. మీడియా వాళ్లు చుట్టుముట్టారు. కెమెరా ఫ్లాష్‌లైట్లు టకటకా వెలుగుతున్నాయి. నాథైతే తుషార్‌ని మళ్లీ పెళ్లి చేసుకుంటున్నట్లుగా ఉంది. ఫ్రెండికోస్ కోఫౌండర్ గౌతమ్ భరత్ మాతో ఉన్నాడు. ఈ జర్నీ ఇంతటితో అయిపోలేదు. మా అనుభవాలన్నీ పుస్తకంగా రాయబోతున్నాం.

● జీరెడ్డి నగేష్ రెడ్డి

ఉజ్బెకిస్తాన్ మర్యాదలు.. కజఖిస్తాన్ ఒంటెపాలు

'లండన్ టు ఢిల్లీ బై రోడ్' కంటే ముందు విషయాలు చెప్పండి.

'లండన్ టు ఢిల్లీ బై రోడ్' కల ఎప్పటి నుంచో ఉంది. దీనికోసం మేం ఒక సంవత్సరం పాటు రీసెర్చ్ చేశాం. ముందు ప్లాన్ చేసుకున్నదానికి, బయలు దేరే ముందు ప్లాన్‌కి చాలా మార్పులు జరిగాయి.

ఫ్రెండికోస్ గురించి రెండు మాటలు?

పెంపుడు జంతువుల కోసం 1979 నుంచి పనిచేస్తున్న నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్ అది. ఈ జర్నీ ద్వారా మేం అరు వేల డాలర్ల ఫండ్స్ కలెక్ట్ చేశాం. దక్షిణ దేశాల వారితో పోల్చుకుంటే మన దేశంలో పెంపుడు జంతువుల పట్ల అంతగా అవేర్‌నెస్ లేదు.

లక్షలాది దేశాల్లో లక్షలాది మనుషుల్ని మీరారు కదా. మీకేం అనిపించింది?

ఎన్నో ప్రతికూలతలున్నా చాలా మంది ఎంత సంతోషంగా జీవిస్తున్నారో చూశాం. టిబెట్ లాంటి ప్రాంతంలో టాయ్‌లెట్స్‌లాంటి కనీస సదుపాయాలు లేకపోయినా వారంతా ఎంతో ఆనందంగా బతుకుతున్నారు.

మీకు ఎప్పటికీ గుర్తుండి పోయే ఒక ఐదు విషయాలు చెప్పండి.

1. ఉజ్బెకిస్తాన్ వారి ఆతిథి మర్యాదలు మరువలేనివి.

2. టిబెట్‌లో 16,400 అడుగుల ఎత్తయిన కొండమీది నుంచి ప్రయాణిస్తున్నప్పుడు పూజకు ఊపిరాడలేదు. కిందికి వచ్చాక ఆక్సిజన్ మాస్క్ పెట్టుకునే వరకు ఇబ్బంది పడింది. రాత్రి మూడు గంటలప్పుడు కారు ఆగిపోయింది. ఏం చేయాలో అర్థంకాలేదు. లక్కీగా వెంటనే స్టార్ట్ అయిందనుకోండి. కానీ అది ఓ భయంకరమైన రాత్రి.

3. కజఖిస్తాన్‌లో గుర్రం, ఒంటెపాలు తాగడం ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

4. ప్రతిదేశంలోనూ పోలీసులు, కస్టమ్స్ అధికారులు ఆపడం మాకు రొటీన్ అయిపోయింది. అఫ్‌కోర్స్ ఒకదశలో దాన్ని కూడా ఎంజాయ్ చేశామనుకోండి.

5. నేపాల్ ఇండియా బార్డర్‌లో 'వెల్‌కమ్ టు ఇండియా' అనే సైన్ బోర్డు చూసిన క్షణం.

హాలీవుడ్ భామ హిందూజపం!

"ఎందుకో నాకు ఆ బాబా ఫొటో చూసిన తర్వాత, హిందూమతం మీద విపరీతమైన ఆసక్తి ఏర్పడింది. ఆ మతంలో ఒక ప్రత్యేకత ఉందనిపిస్తోంది.." ఈ మాటలు అన్నది ఏ భారతీయురాలో అయితే వార్త ఎలాగూ కాదు. కానీ ఆమె ప్రఖ్యాత హాలీవుడ్ నటి, ఆస్కార్ విజేత. జూలియా రాబర్ట్స్ అన్న మాటలు ఇవి. ఇటీవలే ఏబీసీ న్యూస్‌లో ప్రసారమయ్యే గుడ్‌మార్నింగ్ అమెరికా కార్యక్రమానికి ఆమె ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో హిందూమతం పట్ల తన ఆసక్తిని ప్రత్యేకంగా చెప్పుకొచ్చారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన కరోలి బాబా చిత్రపటాన్ని చూశాక జూలియా రాబర్ట్స్‌కు దేవునిపట్ల భక్తి కలిగిందట! కరోలి బాబా మన దేశంలోనే కాదు అమెరికా, జర్మనీలలోని పలు ప్రాంతాలలో దేవాలయాలు, ఆశ్రమాలు నిర్మించారు. అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. బాబా 1973లోనే స్వర్గస్థులైనప్పటికీ, ఆయన పేరు మీద కార్యక్రమాలు ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి. ఆపిల్ సంస్థ సీఈవో స్టీవ్‌జాబ్స్ కూడా ఇండియా వచ్చినప్పుడల్లా బాబా ఆశ్రమాలను సందర్శిస్తుంటారు. ప్రపంచవ్యాప్తంగా చాలామంది ఆధ్యాత్మిక గురువులు బాబాకు భక్తులు. "అందరినీ ప్రేమించు, అందరికీ సేవ చేయి, నిత్యం సత్యాన్ని పలుకుతూ దేవున్ని ప్రార్థించు" అన్న సారాంశంతో బాబా బోధనలు చేసేవారు. ఆ భావాలకు ముగ్ధులయ్యే ఈ హాలీవుడ్ తార మన దేశంపై ప్రేమ పెంచుకున్నట్లు తాజా ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇండియాకు వచ్చినప్పుడు తాజ్‌మహల్‌తోపాటు బాబా ఆశ్రమాన్ని కూడా సందర్శించుకున్నారు. యోగా నేర్చుకున్నారు. హాలీవుడ్‌లో హీరోయిన్‌గా పేరుతెచ్చుకున్న జూలియా నిర్మాతగా, ఫ్యాషన్ మోడల్‌గా రాణించారు. ఆస్కార్ అవార్డును సైతం అందుకుని పేరుప్రతిష్ఠలు సంపాదించుకున్నారు. 'రెడ్ ఓమ్ ఫిలిమ్స్' అనే సంస్థను స్వయంగా తనే నడుపుతున్నారు. ఈ స్థాయిలో ఎదిగిన రాబర్ట్స్ హిందూమతం పట్ల ఆకర్షితులు కావడం భారత్ గొప్పదనమే కదా!

బిఎంఐలో మార్పులొచ్చాయ్!



భారతీయుల ప్రామాణిక బరువులో మార్పులు చోటుచేసుకున్నాయి. గతంలో నిర్ణయించిన బరువుకంటే పురుషులు ఐదు కేజీలు, మహిళలైతే పది కేజీలు అదనంగా ఉండవచ్చని నిర్ణయించారు. అంటే ఆరోగ్యంగా ఉన్న పురుషుడు 60 కేజీలు, మహిళ 55 కేజీలు ఉండాలి. గతంలో ఈ బరువులు 55 కేజీలు, 45 కేజీలుగా ఉన్నాయి. భారత్‌కు స్వాతంత్ర్యం రాకముందు బ్రిటన్‌కు చెందిన న్యూట్రిషన్ కమిటీ నిర్ణయించిన ప్రమాణాలవి. అయితే 1936- 1944 మధ్యకాలంలో నిర్ణయించిన ఈ ప్రమాణాలను ప్రస్తుత కాల పరిస్థితులకు అనుగుణంగా మార్చాల్సిన అవసరం ఉందని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్‌చే నియమించబడిన నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. తాజాగా నిర్ధారించిన బరువులనే భారతీయులకు ప్రామాణిక బరువులుగా గుర్తిస్తారు.

ఈ కమిటీ సూచనల ప్రకారం 18 నుంచి 29 ఏళ్ల మధ్య వయస్సున్న పురుషులు 60 కేజీల బరువు, ఎత్తు 1.73 మీటర్లు, బీఎంఐ (బాడీ మాస్ ఇండెక్స్) 20.3 ఉండాలి. 18 నుంచి 29 ఏళ్ల మధ్య వయస్సున్న మహిళలైతే 55 కేజీల బరువు, 1.61 మీటర్ల ఎత్తు, బీఎంఐ 21.2 ఉండాలి. ఈ బరువు గర్భవతులు కాని వారికి, పాలిచ్చే తల్లులు కాని వారికి మాత్రమే వర్తిస్తుంది. అలాగే తాజాగా నిర్ణయించిన బరువు కోసం ఎన్ని క్యాలరీల ఆహారం తీసుకోవాలనే విషయాన్ని కూడా కమిటీ సూచించింది. పని చేయని పురుషులైతే 2320 క్యాలరీలు, సాధారణ పనిచేసే వారు 2730 క్యాలరీలు, అధిక పనిచేసే వారు 3490 క్యాలరీల ఆహారం తీసుకోవాలి. అదే సాధారణ గృహిణులైతే 1900 క్యాలరీల ఆహారం తీసుకోవాల్సి ఉంటుంది. అధికంగా పనిచేసే వారైతే 2850 క్యాలరీల ఆహారం తీసుకోవలసి ఉంటుంది.

Fair Deals వెంటనే ఆర్డరు చేయండి : 9246107979
Any Time Walker
కేవలం 15 నిమిషాలు "మార్నింగ్ వాకర్" ని వాడండి. సంపూర్ణ ఆరోగ్యవంతులుకండి.
Rs. 9000/- Offer Price Rs. 3999/-
56% ఆదా
బయట మార్నింగ్ వాక్ చేయకుండానే ఇంట్లోనే 10,000 అడుగులు వేయించే "మార్నింగ్ వాకర్"ని కొత్తగా ప్రవేశపెడుతున్నాము.
➤ డయాబెటిస్, అధిక శరీర బరువుతో పాటుగా గెలవగలరు..
➤ మానసిక వత్తిళ్లకు.. రక్తపు పోటుకు దూరంగా వుండండి..
➤ కీళ్ల నొప్పులు.. మెడ నొప్పులు కలిగి ఉపశమనం పొందగలరు.
➤ 10,000 అడుగులు 15 నిమిషాలలోనే ఇంట్లోనే నడవండి.
ఆరోగ్యమే మహాభాగ్యం..
మీరు చలాకీగా చక్కటి, దయాకలిగిన, అధిక శరీరబరువు... మానసిక వత్తిళ్లు, రక్తపోటు... కీళ్ళు... నడుము నొప్పులుంటి అనేక సమస్యలు మిమ్మల్ని ఆరోగ్యానికి దూరిచేస్తాయి.
మీ వయస్సు ఎంత ఉన్నా ఆరోగ్యంగా మీరు ఉండాలంటే కనీసం రోజూ 10,000 అడుగులు మీరు వెయ్యాలి
Handling Charges Rs. 200/- extra.
వంపులున్న మెత్తటి ఫుట్‌రెస్ట్

www.tv24shopee.com Call Now : 9246107979 Order Now
smart phone QWERTY Keypad Mobile
FREE GIFTS
Rs.14000 Offer Price Rs.3999/-
71% ఆదా
100% వ్యాలిడిటీ యునీక్ IMEI
ప్రత్యేకతలు :
డ్యూయల్ సిమ్ | డ్యూయల్ స్టాండ్ బై
F.M రేడియో | MP3 & MP4 ప్లేయర్
3.2MegaPixel కెమెరా | E- బుక్ రీడర్
U.S.B, బ్లూటూత్ | వీడియో&ఆడియో రికార్డింగ్
2 GB వరకు సపోర్ట్ | సపోర్టింగ్ వీడియో కాల్స్
అల్ట్రా థిన్ స్లైడ్ ఫోన్ | సపోర్ట్ గేమ్ ఫంక్షన్
సపోర్ట్ మల్టీ లాంగ్వేజ్ | న్యూయలీ కెమెరా
Dual camera
Optical Mouse
Optical Mouse
Handling Charges Rs. 200/-extra.